క్లుప్తంగా

స్విమ్మింగ్‌లో బాపట్ల విద్యార్థుల సత్తా



బాపట్ల: స్విమ్మింగ్ పోటీల్లో బాపట్ల విద్యార్థులు 10 స్వర్ణ, రెండు సిల్వర్, ఒక బ్రాంజ్ పతకాలు సాధించటం ఎంతో సంతోషకరమని ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఆయన నివాసంలో సోమవారం అభినందించారు. ఈ నెల 8, 9 తేదీల్లో నరసరావుపేటలో రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో విద్యార్థులు పలు పతకాలు సాధించారు. ఈ మేరకు ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడారు. క్రీడా రంగంలో బాపట్లకు మొదటి నుంచి మంచి పట్టు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.రాకేష్ వర్మ, కార్యదర్శి మంతన నాగమురళి, సభ్యులు ఖాజామొహిద్దీన్ ఉన్నారు. పతకాలు సాధించిన వారిలో బి.హర్షవర్ధన్‌రాజు, సీహెచ్ అవిజ్ఞా, లాస్యశ్రీ, వివేక్‌గౌడ్ ఉన్నారు.

జాతీయ మత్స్య రైతు దినోత్సవం



కూచిపూడి(వేమూరు): చేపలు పెంపకం అధిక లాభాలు సాధించడం జరుగుతుందని జిల్లా మత్స్య శాఖ అధికారి సురేష్ అన్నారు. అమర్తలూరు మండలంలోని కూచిపూడి గ్రామంలో మత్స్య శాఖ రాష్ట్ర స్థాయి అధికారుల అధ్వర్యంలో సోమవారం జాతీయ మత్స్య రైతులు దినోత్సవం నిర్వహించారు. చేపలు, రొయ్యలు పెంపకంలో మెళకువలను వివరించారు. వేమూరులోనే చేప పిల్లలు పెంపకంలో కూచిపూడికి మంచి పేరుందన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డీబీఎస్ గిరి, విశ్రాంత శాస్త్రవేత్త రంగాచార్యులు, సీనియర్ సైంటిస్ట్ అజిత్‌క్రిష్ణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్లు పంపిణీ



దాసరిపాలెం(భట్టిప్రోలు): గొరిగపూడి పంచాయతీ పరిధిలోని దాసరిపాలెం యువతకు రూ.25వేలు వ్యయం చేసే రెండు క్రికెట్ కిట్లను గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలేమ్‌రాజు సోమవారం అందజేశారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఫౌండేషన్ ప్రచార కమిటీ కన్వీనర్ యన్నం సురేష్, సభ్యులు పచ్చిగళ్ల అనిల్, కూచిపూడి వినయ్, రవి, మాతంగి రాంబాబు, కోటేశ్వరరావు, కోట విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'స్పందన'క ఏడు అర్జీలు



రేపల్లెరూరల్: స్పందన కార్యక్రమంతో ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆర్డీఓ జగన్నాధం పార్థసారధి అన్నారు. స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఆయన అర్జీలు స్వీకరించారు. ఏడు వినతి పత్రాలు అందాయని తెలిపారు. సర్వే కోసం 3, పట్టణంలో డోరు నంబరు మంజూరుకు 1, పింఛనకు 1, తాలూకా ఎదురుగా ఉన్నటువంటి ఔట్‌పోస్ట్‌ను మార్చాలని 1, డీఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన కేసును పరిష్కరించాలని 1 అర్జీలు అందాయన్నారు. ఆయా సమస్యలను పరిశీలించి, పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు తెలియజేసినట్లు చెప్పారు.

పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచండి

తెనాలిఅర్బన్: పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరచాలని ట్రైనీ ఐఏఎస్ అధికారి శివ్ నారాయణశర్మ సూచించారు. తెనాలి చినరావూరు తోటలోని పారిశుద్ధ్య కార్యాలయాన్ని సోమవారం ఆయన సందర్శించారు. కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, మాట్లాడారు. చెత్త సేకరణ వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ కె.హెలెన్ నిర్మల, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఆకురాతి రామచంద్రరావు, శ్రీనివాసరావు, హార్టి కల్చర్ ఆఫీసర్ శేషుబాబు ఉన్నారు.

నేడు జగనన్న సురక్ష శిబిరాలు

భట్టిప్రోలు: ఐలవరం-2, సూరేపల్లి గ్రామ సచివాలయాల్లో మంగళవారం జగనన్న సురక్ష శిబిరాలు జరుగుతాయని ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరరావు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ తిరువీధుల ఉదయభాస్కరి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొంటారని పేర్కొన్నారు.

పవన్ వ్యాఖ్యలకు రగిలిన ఆగ్రహ జ్వాల..!

- పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- ప్రధాన కూడళ్లలో పవన్ దిష్టిబొమ్మలు దహనం
- నిస్వార్థ సేవలు కనిపించడం లేదా అంటూ ఆగ్రహం


పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను చెప్పలతో కొడుతున్న మహిళా వలంటీర్లు

బాపట్ల అర్బన్: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తమపై చేసిన వ్యాఖ్యలను వలంటీర్లు తీవ్రంగా ఖండించారు. తక్షణమే క్షమాపణ చెప్పాలంటూ సోమవారం నిరసన వ్యక్తం చేశారు. బాపట్లలోని వెదుళ్ళపల్లి సెంటర్‌లో మండల వలంటీర్లు పవన్ కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఒంటరి మహిళలు, వితంతువుల వివరాలు సేకరించి సంఘ విద్రోహ శక్తులకు వలంటీర్లు సమాచారం ఇస్తున్నారని ఆయ చేసిన ఆరోపణలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిస్వార్థంగా వలంటీర్లు చేస్తున్న సేవలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వలంటీర్ వ్యవస్థను నిర్వీరం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. పవన్ కల్యాణ్ వెంటనే వలంటీర్లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి, దహనం చేశారు.

పవన్ కల్యాణ్ దిష్ట బొమ్మ దహనం

వలివేరు(వేమూరు): జనసేన అధినేత పవన్ కల్యాణ్ వలంటీర్లపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ చుండూరు మండలంలోని వలివేరు గ్రామ వలంటీర్లు సోమవారం వలివేరు సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పవన్ కల్యాణ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ప్రభుత్వం పథకాలను అవినీతి తావు లేకుండా ప్రజలకు అందిస్తున్న వలంటీర్లపై పవన్ కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు గాదె శివరామ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్ల నిరసన

కొల్లూరు : మండలంలోని చినపులివర్రులో వలంటీర్లు పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. గ్రామంలో జనసేన వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. కొల్లూరులోని 3 సచివాలయాల వలంటీర్లు నిరసన ప్రదర్శన చేశారు.

పవన్ వ్యాఖ్యలను ఖండిస్తూ వలంటీర్లు

భట్టిప్రోలు: వలంటీర్ల వ్యవస్థను కించపరుస్తూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. సోమవారం భట్టిప్రోలు సచివాలయం వద్ద వలంటీర్లు నిరసన వ్యక్తం చేశారు. వలంటీర్లు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ ఏలూరులో చేసిన వ్యాఖ్యలు తమను ఎంతో బాధించాయన్నారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తుంటే ఆయన చేసిన అర్థ రహిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో పవన్‌కు తగిన గుణపాఠం చెబుతామని వలంటీర్లు హెచ్చరించారు. మహిళా వ్యతిరేకి పవన్ కల్యాణ్ డౌన్‌డౌన్ అంటు నినాదాలు చేశారు. వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, కో-ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్, వైఎస్సార్ సీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పీజీ అరుణ్‌శాస్త్రి తదితరులున్నారు.

వలంటీర్లను అవమానించడం సిగ్గుచేటు

బాపట్లటౌన్: ఏలూరు సభలో వలంటీర్లపై జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చేసిన వాఖ్యలు అవమానకరంగా ఉన్నాయని వలంటీర్లు ఆగ్రహించారు. సోమవారం సాయంత్రం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించి, పవన్ కల్యాణ్‌పై చర్యలు తీసుకోవాలని సీఐకు వినతిపత్రం అందజేశారు. వలంటీర్లు మాట్లాడుతూ ఒంటరి మహిళలు, వితంతువులను వేరే ప్రాంతాలకు మేము తరలిస్తున్నామని వ్యాఖ్యనించడం అతని అవివేకానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. త్వరలో వలంటీర్లు అంటే ఏంటో.. పవన్‌కు చూపిస్తామంటూ ఆగ్రహించారు.


పట్టణ సీఐకు వినతిపత్రం అందజేస్తున్న పట్టణంలోని వలంటీర్లు

చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

చెరుకుపల్లి: ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా కష్టపడి సేవ చేస్తున్న వలంటీర్లను కించపరిచే విధంగా జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయటం దుర్మార్గమని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామినేని కోటేశ్వరరావు మండిపడ్డారు. ఆరుంబాక సచివాలయంలో పవన్ వ్యాఖ్యలను ఖండిస్తూ వలంటీర్లు నిరసన చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి..పేదలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణంలో సొంతవారే పట్టించుకోని పరిస్థితుల్లో అంధ్రప్రదేశ్ లో వలంటీర్లు అందించిన సేవలు వెలకట్టలేనివన్నారు. గౌరవవేతనంతో అంతటి గొప్ప సేవలందిస్తున్న వలంటీర్లపై పవన్ కల్యాణ్ ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాడ్ చేశారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై డి.వెంకట కొండారెడ్డికి ఫిర్యాదు చేశారు.


వలివేరు సెంటరులో పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మ దహనం


భట్టిప్రోలులో నిరసన వ్యక్తం చేస్తున్న వలంటీర్లు


చినపులివర్రులో పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మతో వలంటీర్ల నిరసన


పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న ఆరుంబాక వలంటీర్లు

ఎంసీపీ క్రీడాకారులకు అభినందన


విజేతలను అభినందిస్తున్న ఎంసీపీ సభ్యులు

రేపల్లె రూరల్: క్రీడల్లో ప్రతిభ చాటే క్రీడాకారులకు బంగారు భవిష్యత్ ఉంటుందని ఎంసీపీ క్రీడా విభాగం కార్యదర్శి జి.హనుమంతరావు అన్నారు. ఇటీవల గుంటూరులో నిర్వహించిన జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ప్రతిభ చాటిన ఎంసీపీ క్రీడాకారులను సోమవారం సాయంత్రం స్థానిక కార్యాలయంలో అభినందించారు. ఈ నెల 8, 9 తేదీల్లో గుంటూరులోని కేఎస్ఆర్ స్టేడియంలో జరిగిన 50వ జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో తమ క్రీడాకారులు పాల్గొని, వివిధ కేటగిరిలలో ప్రథమ స్థానాల్లో నిలిచారన్నారు. అండర్-11 విభాగంలో కె.దూహిత, అశోక్ తేజ్ విన్నర్లుగా అండర్-13 విభాగంలో పూజశ్రీ విన్నర్‌గా నిలిచిందన్నారు. క్రీడాకారులకు శిక్షణనిచ్చిన కోచ్ రవిని అభినందించారు. సెప్టెంబర్ 24 నుంచి విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఎంసీపీ కార్యదర్శి పరుచూరి శ్రీనివాసరావు, సభ్యులు బాపారావు, రామకృష్ణబాబు, నంబూరు సత్యప్రసాద్ పాల్గొన్నారు.

తెలుగు ప్రముఖులకు 'అవతార పురుషుడు' బహూకరణ

తెనాలి: అమెరికాలో రెండు రోజులు జరిగిన 23వ 'తానా' మహా సభల్లో ఎన్టీఆర్ జీవిత చరిత్రపై తెనాలికి చెందిన బాలసాహితీవేత్త, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ షేక్ అబ్దుల్ హకీంజాని రచించిన 'అవతార పురుషుడు' పుస్తకాన్ని పలువురు ప్రముఖులకు అందజేశారు. తెనాలికి చెందిన ప్రవాస భారతీయుడు, మానసిక వైద్యుడు డాక్టర్ బాబు ఆర్.వడ్లమూడి ఈ పుస్తకానికి ప్రచురణ కర్త. అమెరికాలోని ఉంటున్న డాక్టర్ బాబు ఈ పుస్తకాన్ని తానా సభలకు విచ్చేసిన మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, నందమూరి బాలకృష్ణ, వసుంధర దంపతులు, సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, సినీగేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు తదితర ప్రముఖులకు స్వయంగా అందజేశారు. డాక్టర్ కృష్ణ ఉన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

బాపట్లటౌన్: ఉచిత ఉద్యోగ శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పట్టణంలోని భావపురి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మైనార్టీలకు ఉద్యోగాల ఉచిత శిక్షణ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలోని భావపురి విద్యా సంస్థలలో జులై 12 నుంచి 90 రోజుల పాటు ప్రభుత్వ ఉద్యోగార్హత పరీక్షలకు ముస్లిం, క్రిష్టియన్ బీసీ-సీ, దూదేకుల, జైన, బౌద్ధ, సిక్కు, పారశీక వంటి మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్ మెంట్ ఆఫ్ మైనార్టీ భావపురి విద్యా సంస్థలు సంయుక్తంగా జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నాయన్నారు. అర్హులైన, ఆసక్తి గల అభ్యర్థులు బాపట్ల అన్నపూర్ణ థియేటర్ గేటు ఎదురుగా ఉన్న నాయుడు స్కూల్ రోడ్‌లోని భావపురి విద్యా సంస్థల్లో తమ పేరు నమోదు చేసుకొని, శిక్షణ పొందాలన్నారు. వివరాలకు ప్రిన్సిపల్ ఆవుల వెంకటేశ్వర్లు నంబరుకు 9848791935 సంప్రదించాలన్నారు. నయీమ్ బాషా, వెంకటేశ్వరరావు, హరికృష్ణ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

బాపట్ల: అంగన్వాడీల సమస్యలను పరిష్కారించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.రేఖ ఎలిజిబెత్ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద 36 గంటల ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎలిజిబెత్ మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ అనేక సమస్యలు ఎదురుకొంటున్నారని తెలిపారు. పౌష్టికాహారం అందించేందుకు ఐసీడీఎస్‌లకు బడ్జెట్ పెంపుదల చేయాలని కోరారు. కనీస వేతనం అమలు చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షురాలు ఝూన్సీ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్.మజుందార్, నాయకులు మణిలాల్, పి.నాగేశ్వరరావు, కె.నిరంజన్ ప్రమీలా, అనిత, రత్న కుమారి పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాతున్న రేఖ ఎలిజిబెత్

కోన ప్రభాకరరావు విగ్రహం పెట్టి తీరుతా

- నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కోన విగ్రహాలు
- ఎమ్మెల్యే కోన రఘుపతి


కోన ప్రభాకరరావు విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల: ఎవరు వద్దన్నా ..ఎవరు కాదన్నా.. పట్టణంలోని చీలు రోడ్డు సెంటర్‌లో కోన ప్రభాకర్‌రావు విగ్రహం ఏర్పాటు చేసి, కోన ప్రభాకరరావు సర్కిల్‌గా నామకరణం చేసి తీరుతామని బాపట్ల శాసనసభ్యుడు కోన రఘుపతి ఘాటుగా వ్యాఖ్యానించారు. కోన ప్రభాకరరావు 107వ జయంతి సందర్భంగా బాపట్ల పాత బస్టాండ్ సెంటరులో కోన ప్రభాకర్‌రావు విగ్రహానికి సోమవారం ఆయన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కోన మాట్లాడారు. 21ఏళ్ల రాజకీయ జీవితంలో తనకు భయమంటే ఏంటో తెలియదన్నారు. కోన ప్రభాకరరావు విగ్రహం మీద రాజకీయాలు చేయటంపై ఘాటుగా స్పందించారు. మాజీ గవర్నర్, బహుముఖ ప్రజ్ఞాశాలి కోన ప్రభాకర్‌రావు విగ్రహం ఏర్పాటుపై.. చిల్లర రాజకీయాలు చేస్తున్న వారిపై నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దయ వల్ల బాపట్ల జిల్లా అయ్యిందన్నారు. అన్ని జిల్లా కేంద్రాల కంటే మిన్నగా బాపట్లని అభివృద్ధి చేయాలని ఎంతో కష్టపడుతున్నానన్నారు. బాపట్ల నియోజకవర్గంలోని 59 గ్రామాల్లో కోన ప్రభాకరరావు విగ్రహాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, చేజర్ల నారాయణరెడ్డి, కాగిత యజ్ఞయ్య, కూనపురెడ్డి అవినాష్‌నాయుడు, ఇనగలూరి మాల్యాద్రి, చింతల రాజశేఖర్, జోగి రాజా, చల్లా రామయ్య, కొట్రా ఏడుకొండలు, ధూళిపాళ్ల రాము, తన్నీరు అంకమ్మరావు, వడ్డిముక్కల డేవిడ్, రంగారావు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ సమస్యలపై వినతి

బాపట్ల: బాపట్ల బార్ అసోసియేషన్ సమస్యలను పరిష్కారించాలని ఏపీ హైకోర్టు యాక్టింగ్ చీఫ్ జస్టిస్ ఆకుల వెంకట శేషసాయికి అసోసియేషన్ అధ్యక్షుడు భీమాలీలా కృష్ణ హైకోర్టులో సోమవారం వినతిపత్రం అందించారు. రెగ్యులర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిని, స్టెనోగ్రాఫర్స్‌ని నియమించాలని, 6వ అడిషనల్ జిల్లా కోర్టు జడ్జి పని దినాలు మరో మూడు రోజులు పెంచాలని కోరారు. సీనియర్ న్యాయ వాదులకు, దివ్యాంగుల కోసం లిఫ్ట్ సౌకర్యం కల్పించాలని కోరారు. జస్టిస్‌ను కలిసిన వారిలో నందనవనం ప్రసాద్, గవిని శ్రీనివాసరావు, కేసని శ్రీనివాసరావు, లంబు సాంబశివరావు, యెనుమల భాస్కర్‌గౌడ్, ద్వారపల్లి ఫిలిప్ ఉన్నారు.

ముగ్గురు జూదరుల అరెస్ట్

రేపల్లెరూరల్: పేకాట ఆడుతూ ముగ్గురు పట్టబడిన ఘటన మృత్యుంజయపాలెంలో సోమవారం చోటుచేసుకుంది. చోడాయపాలెం ఎస్ఐ శివప్రసాద్ వివరాల మేరకు.. మృత్యుంజయపాలెంలో దాడులు చేయగా.. ముగ్గురు పేకాట ఆడతూ పట్టుబడ్డారన్నారు. వీరి నుంచి రూ.1940లు స్వాధీనం చేసుకుని, కోర్టులో హాజరుపరిచినట్లు చెప్పారు.

ప్రతి ఇంటికి సంక్షేమం ఘనత సీఎం వైఎస్ జగన్‌దే..


విద్యార్థికి ధృవీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

సమ్మెటవారిపాలెం(కర్లపాలెం): రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. సోమవారం సమ్మెటవారిపాలెం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష శిబిరం జరిగింది. ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్య అతిథిగా పాల్గొని, లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన మాట్లాడుతూ గతంలో పని చేసిన ముఖ్యమంత్రులెవ్వరూ ఇన్ని పథకాలు అమలు చేయలేదని అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కరోనా మహమ్మారి విజృంభించినా అన్ని సమస్యలు అధిగమించి ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దేనన్నారు. పాతనందాయపాలెం గ్రామ సచివాలయంలో జరిగిన క్యాంప్‌లో డీపీవో దాసరిరాంబాబు, ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు అర్జీదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. సర్పంచ్‌లు పిట్టు నాగాంజనేయరెడ్డి, కావూరి చిట్టెమ్మ, ఆట్ల వెంకటేశ్వరమ్మ, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ సమ్మెట వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దారు జి.కేశవనారాయణరావు, ఈవోపీఆర్డీ ఎ.ఎలీషాబాబు, డిప్యూటీ తహసీల్దారు ఎస్కే సలీమా, సూపరింటెండెంట్ ఫైజుద్దీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక 'జగనన్న సురక్ష'


బాపట్ల అర్బన్ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించాలని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. సోమవారం బాపట్ల పట్టణంలోని యాదవపాలెం ఇమ్మడిశెట్టివారిపాలెం సచివాలయాల్లో జరిగిన జగనన్న సురక్ష శిబిరాల్లో ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొన్నారు. యాదవపాలెం సచివాలయ పరిధిలో మొత్తం 769 మంది దరఖాస్తు చేసుకోగా 765 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్స్ 405 మందికి, ఆదాయ ధృవీకరణ పత్రాలు 353 మందికి, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఒకరికి, రైస్ కార్డ్ యాడింగ్ నలుగురికి, రేషన్ కార్డు ఒకరికి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఇమ్మడిశెట్టివారిపాలెం సచివాలయ పరిధిలో 1100 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లను ఎమ్మెల్యే అందజేశారు. బాపట్ల మున్సిపాలిటీ కమిషనర్ ఎ.భాను ప్రతాప్, పట్టణ పార్టీ అధ్యక్షుడు సుధీర్ బాబు, జేసీఎస్ కన్వీనర్ వడ్డి ముక్కల డేవిడ్, చేజర్ల నారాయణరెడ్డి, ఇమ్మడి శెట్టి శ్రీనివాసరావు, ఇనగలూరి మాల్యాద్రి, అట్ల ప్రసాద్ రెడ్డి, వలంటీర్లు అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


జగనన్న సురక్షతో ప్రతి ఇంటికి సేవలు


వరహాపురం(వేమూరు): జగనన్న సురక్ష శిబిరాల ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని ఎంపీపీ యల్లమాటి మోహన్ అన్నారు. వరహాపురం, పెరవలిపాలెం గ్రా మాల్లో సోమవారం జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించారు. వరహాపురం గ్రామంలో తహసీల్దారు శ్రావణ కుమార్, పంచాయతీ విస్తరణాధికారి శేఖర్, పెర వలి పాలెం క్యాంపులో ఎంపీడీవో శ్రీనివాసరావు, డీటీ నాగరాజు పాల్గొన్నారు. పెరవలిపాలెంలో కుల ధృవీకరణ పత్రాలు 617, ఆదాయం సర్టిఫికెట్లు 633, కౌలు గుర్తింపు కార్డులు 189, ఆధార్ సర్వీసు 248, మొత్తం 1,687 సర్టిఫికెట్లు అందించారు. వరహాపురంలో కుల ధృవీకరణ పత్రాలు 256, ఆదాయం సర్టిఫికెట్లు 256, కౌలు గుర్తింపు కార్డులు 50, ఆధార్ సర్వీసు 128, జన న ధృవీకరణపత్రాలు 6, మరణ ధృవీకరణ పత్రాలు 9, మొత్తం 695 సర్టిఫికెట్లు అందించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో సత్వర సేవలు

రేపల్లె రూరల్: జగనన్న సురక్ష శిబిరాలతో ప్రజలకు సత్వర సేవలు అందిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ అన్నారు. పట్టణంలోని 6, 7 వార్డు సచివాలయాల పరిధిలోని గాలివారివీధిలోని సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష క్యాంప్‌లో సోమవారం ఆమె పాల్గొన్నారు. వార్డులో 534 మందికి వివిధ రకాల సర్టిఫికేట్‌లను అందజేశారు. వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, వైస్ చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త, కౌన్సిలర్‌లు ఆకొెట్టి భార్గవి, రెడ్డి శివశంకర్, కమిషనర్ విజయ సారథి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.


ధృవీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి


పెరవలిపాలెంలో సర్టిఫికెట్లు అందజేత..


ధృవీకరణ పత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంగ